# జగిత్యాల గడ్డపై

# గులాబీ జాతర





మైతాపూర్‌లో రోడ్ షోకు హాజరైన ప్రజలు, జగిత్యాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



రాయికల్ : ఇటిక్యాలలో రోడ్ షోకు హాజరైన ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రోడ్‌షోలకు జన నీరాజనం

- బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా కవిత ప్రచారం
- 12 గంటల పాటు ప్రచారం
- ఉద్యోగాల కల్పనపై లెక్కలతో సహా విపులీకరణ
- యువత ఆలోచించాలని సూచన
- సంజయ్ కుమార్‌పై ప్రశంసలు
- భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి
- రోడ్ షోలకు బారుల తీరిన జనం
- కదిలివచ్చిన మహిళా లోకం

జగిత్యాల, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ) : జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మాకునూరు సంజయ్ కుమార్ మద్దతుగా నిజామాబాద్ ఎమ్మెల్సీ, భారత జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శనివారం నిర్వహించిన రోడ్‌షోలతో నియోజకవర్గం గులాబీ జాతరను తలపించింది. రాయికల్ మండలం మైతాపూర్, ఇటిక్యాల, భూపతిపూర్, తాట్లవాయి, కట్కాపూర్, బీర్‌పూర్, అల్లీపూర్, రాయికల్ మున్సిపల్ కేంద్రంతోపాటు జగిత్యాలలో రోడ్‌షోలకు జనం నీరాజనం పట్టింది. ఎమ్మెల్సీ కవిత ఉదయం 10 గంటలకు నిజామాబాద్ నుంచి రోడ్డు మార్గం ద్వారా నేరుగా రాయికల్ మండలం మైతాపూర్‌కు చేరుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత స్వాగతం పలికారు. అనంతరం కవిత భారీ ర్యాలీగా మైతాపూర్ గ్రామంలోకి చేరుకొని, చౌరస్తా వద్ద ప్రజలను ఉద్దేశించి ఇరువై ఐదు నిమిషాలపాటు ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం, అనుభవించిన కష్టాలు, కన్నీళ్లును కండ్లకు కట్టినట్టు వివరించారు. కాంగ్రెస్, బీజేపీ తప్పుడు విధానాలు, ఆ పార్టీ అభ్యర్థుల పట్టింపులేని తనంను ఆమె ఉదహరించారు. గడిచిన తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధి, కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా చేసుకోవాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. అలాగే ప్రజలపై అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ ఉన్న అంకితభావాన్ని తెలియజేశారు. ఓడినా.. గెలిచినా జనంతోనే ఉండే డాక్టర్ సంజయ్‌ని గెలిపించాలని ఆమె కోరడంతో, ప్రజలు చేతులు పైకెత్తి మద్దతు తెలిపారు. అలాగే డాక్టర్ సంజయ్ కార్తీకదీపంలో డాక్టర్ బాబు అంతటి మంచివాడని, ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరడంతో అందరూ చప్పట్లతో జేజేలు పలికారు. అనంతరం ప్రజలు కవితతో కరచాలనం చేయడానికి సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు. కొందరు మహిళలు, వృద్ధులు తమకు పథకాలు, పెన్షన్లు, రేషన్‌కార్డులు ఇబ్బందులు ఉన్నాయని చెప్పగా, ఓపికగా వారితో మాట్లాడడంతోపాటు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తర్వాత కవిత ఇటిక్యాల గ్రామ శివారు శివాజీ విగ్రహం వద్దకు చేరుకోగా, వందలాది మంది గ్రామస్తుల స్వాగతం పలికారు. అక్కడి నుంచి సాయిబాబా ఆలయం వరకు ఓపెన్‌టాప్ జీపులో ఆమె వచ్చారు. అక్కడ జడ్పీ చైర్‌పర్సన్ ప్రసంగిస్తుండగా.. స్వల్ప అస్వస్థతకు గురై పక్కన కూర్చున్నారు. పదినిమిషాల తర్వాత తిరిగి కోలుకొని ప్రసంగించారు. అనంతరం భూపతిపూర్ క్రాస్ రోడ్డు వద్దకు చేరుకొని, బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలను, మ్యానిఫెస్టోలో పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ నాయకుడు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వల్లే రైతురుణ మాఫీ ఆలస్యమైందని, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సర్కారు 2.30 లక్షల ప్రభుత్వోద్యోగాలు, 30 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు భర్తీ చేసిందని, కానీ ఆయన ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారని, యువత ఆలోచించాలని సూచించారు. లెక్కలతో సహా వివరించడంతో యువత సైతం ఆలోచనలో పడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత హామీలను సైతం ఆమె వివరించారు. అక్కడి నుంచి తాట్లవాయి, కట్కాపూర్ రోడ్డుషోలో ఆమె పాల్గొన్నారు. అనంతరం బీర్‌పూర్ మండలంలోని ఒక శుభకార్యానికి హాజరయ్యారు. ఆ తర్వాత అక్కడ సమావేశంలో ప్రసంగించారు.

అక్కడి నుంచి అల్లీపూర్ చేరుకొని, అంబేద్కర్ విగ్రహం వద్ద కవిత ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అల్లీపూర్‌ని మండలం చేస్తామని ప్రకటించారు. పోలింగ్ రోజు ప్రజలు కారు గుర్తుపై గుద్దే గుద్దుడుకు ఈవీఎంలు దద్దరిల్లాలని పిలుపునిచ్చారు. గల్ఫ్ కార్మికులు అధికంగా ఉన్నారని, వారి కోసం కేసీఆర్ బీమాను అమలు చేస్తామన్నారు. అక్కడి నుంచి రాయికల్ పట్టణంలోని అంగడి బజార్, గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన రోడ్డు షోల్లో పాల్గొని ప్రసంగించారు. జగిత్యాల పట్టణానికి చేరుకొని, మంచినీళ్ల బావి వద్ద రోడ్డు షోలో అశేష జనవాహిని ఉద్దేశించి కవిత ప్రసంగించారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సాగిన రోడ్‌షోలో కవిత తన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. ప్రతి అంశాన్ని వివరించి చెబుతూ, ప్రజలను ఆలోచింపజేశారు. రోడ్‌షోలకు పెద్ద సంఖ్యలో జనం రావడంతో నాయకులు, కార్యకర్తలు నూతనోత్సాహంలో మునిగితేలుతున్నారు. సమావేశాల అనంతరం ప్రజలు, ముఖ్యంగా మహిళలు, యువకులు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు, సీఎంగా కేసీఆర్ ఉండాల్సిన ఆవశ్యతపై చర్చించడం కనిపించింది.



ఇటిక్యాల రోడ్‌షోకు తరలివచ్చిన జనం



సారంగాపూర్: బీర్‌పూర్‌లో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు, నాయకులు



రాయికల్‌లో భారీ గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



రాయికల్ రోడ్‌షోకు హాజరైన గ్రామస్తులు

**Format C-1**

**Declaration about Criminal Cases :**

*(as per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme cour of in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name and addres of Candidate : **M. SANJAYKUMAR S/o. HANMANTHARAO**
Aged 61 Years, R/o. 1-113, ANTHARGAM (V), JAGTIAL MANDAL, JAGTIAL DISTRICT OF TELANGANA STATE

Name of the political party : **BHARAT RASHTRA SAMITHI PARTY (BRS)**

Name of the Election : Legislative Assembly Elections (MLA)

Name of the Constituency : **JAGTIAL (21)**

I, **M. SANJAYKUMAR** a candidate for the above-mentioned election declare for public information the following details about my criminal antecedents :

| Sl. No. | Pending Criminal Cases | | Details about cases of conviction of Criminal Cases | |
|---|---|---|---|---|
| | Case No. and Status of Case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of the Court & date (s) of Order (s) | Description of offence (s) & Punishment imposed. |
| 01 | NIL | NIL | NIL | NIL |

Sd/- M. SANJAYKUMAR, 21-JAGTIAL ASSEMBLY CONSTITUENCY CANDIDATE